



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 23 ఎడిటర్ : పాలగోని రాజేష్ ఆదివారం 16 -02-2025 పేజీలు : 8 వెల : 4-00


## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి




హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్**

ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా

మిగతా 2లో

## గిరిజన జాతి కోసం త్యాగం చేసిన సేవాలాల్

### ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి

### జయంతి వేడుకల్లో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్



మహబూబ్‌నగర్,**సూర్యటుడే న్యూస్**గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు.

మిగతా 2లో

# ఆసక్తి రేపుతున్న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన



**స్థానిక సంస్థల ఎన్నికలు, మంత్రివర్గ విస్తరణపై రాహుల్‌గాంధీతో చర్చలు**

హైదరాబాద్, **సూర్యటుడే న్యూస్** తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ పార్టీ అధినాయకత్వంతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పాటుగా.. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైనా రేవంత్ పార్టీ ముఖ్య నేత రాహుల్ తో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఆరుగురుకి అవకావం పైనా ప్రతిపాదలు కోరారు. ఇక, టీపీసీసీకి కొత్త ఇంఛార్జ్ రావటంతో.. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల పైన నిర్ణయాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారింది. తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త ఇంఛార్జ్ ను నియ మిస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. తక్కవ కాలంలోనే తెలంగాణ పార్టీ ఇంఛార్జ్ ల మార్పు రాజకీయంగా చర్చకు కారణమవుతోంది.

# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

**ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు**

### బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా

### గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా



ఖమ్మం,**సూర్యటుడే న్యూస్** : రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాల మూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో త్తటెడు మట్టి పోయ లేద౯న్నారు. రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడు స్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమ తులు తెచ్చు కుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

## ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు




- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
- బిసి జనాభాపై తప్పడు లెక్కలు సరికాదు
- గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి
- జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

## అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

- సేంద్రియ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్ప
- చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు
- నెల్లూరు పరర్యటనలో సిఎం చంద్రబాబు




మిగతా 2లో

## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం




హైదరాబాద్, సూర్యటుడే న్యూస్: కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను

మిగతా 2లో

## ఓర్వకల్లుకు ఆనాడే ఉయ్యాలవాడ పేరు ఖరారు




## పది పరీక్షల నిర్వహనకు పటిష్ట భద్రత




- పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు
- 40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 ఫిబ్రవరి 2025

# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

(మొదటి పేజి (తరువాయి)

బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. ‘మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడించారు.

ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్టా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు



పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుం టామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.



# అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

నెల్లూరు,ఫిబ్రవరి15:అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను.. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు.. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం.. పేపర్లు . బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే పక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇరిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు.. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు.. గ్రామాల్లో డైరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి.. ప్రస్తుతం జనాభా పెరగాల్సిన అవసరం ఉంది.. దీనిని బాధ్యతగా తీసుకోవాలి.. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.

# ఆసక్తిరేపుతున్న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

(మొదటి పేజి (తరువాయి)

ఇప్పుడు నూతన బాధ్యతలను మీనాక్షి నటరాజన్ కు అప్పగించారు. రాహుల్ టీం లో కీలకంగా ఉన్న మీనాక్షికి తెలంగాణ బాధ్యతలు అప్పగించటం ద్వారా రాష్ట్రంలో వ్యవహారాల పైన పార్టీ హైకమాండ్ మూడ్ ఏంటనేది స్పష్టం అవుతోంది. ఇదే సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన పిలుపు మేరకు సీఎం రేవంత్ పార్టీ అగ్ర నాయకత్వంతో సమావేశం అవుతున్నారు. ఈ భేటీలో కీలక అంశాల పైన చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతుండగా.. ఇప్పుడు ఆమోదం దిశగా చర్చ జరుగుతోందని సమాచారం. కులగణన పూర్తి చేయటంతో సూర్యాపేటలోనూ.. గద్వాల్ లోనూ ఏప్రిల్ నూ సభలు ఏర్పాటు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ సభలకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. ఇక.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పూర్తి చేసిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాలను పార్టీ నాయకత్వానికి వివరిం చనున్నారు.

# ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

ఖమ్మం,ఫిబ్రవరి15 బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు.

# గిరిజన జాతి కోసం త్యాగం చేసిన సేవాలాల్

(మొదటి పేజి (తరువాయి)



గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండాలను కేసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజక వర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, క్రిడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్లు చెప్పారు. గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాలు నిర్మాణం చేసిన్నట్లు తెలిపారు.కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయక్, రాంలక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, గణేష్, కిషన్ పవర్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం




(మొదటి పేజి (తరువాయి)

ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది‘ అని భట్టి అన్నారు.

# పది పరీక్షల నిర్వహనకు పటిష్ట భద్రత

హైదరాబాద్, ఫిబ్రవరి15 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.

అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు.వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

# ఓర్వకల్లుకు ఆనాడే ఉయ్యాలవాడ పేరు ఖరారు

## ఇప్పుడు కొత్తగా బాబు ఉయ్యాలవాడ పేరుతో డ్రామా

## మండిపడ్డ వైసిపి ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి




అమరావతి,ఫిబ్రవరి15 ఓర్వకల్లు విమానాశ్రయానికి 'ఉయ్యాలవాడ' పేరు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న డ్రామాలతో ఆయన ప్రచార పిచ్చి పీక్‌కు చేరుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి నాలుగేళ్ల క్రితమే నాటి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారికంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారని గుర్తు చేశారు. ఈ విషయం కూడా తెలుసుకోకుండా సీఎం చంద్రబాబు ఈ అంశంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. రెడ్డి సంఘం ప్రతినిధుల పేరుతో కొందరిని పిలిపించుకుని వారితో ఒక వినతిపత్రం తీసుకున్నారు. సదరు సంఘం ప్రతినిధులు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని, గతంలో ఈ మేరకు సీఎంగా పనిచేసిన వైఎస్ జగన్ హామీ ఇచ్చి విస్మరించారంటూ చంద్రబాబుకు విన్నవించుకున్నారు. వెంటనే చంద్రబాబు చాలా అన్యాయం జరిగింది..

సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 ఫిబ్రవరి 2025

## నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

-ఎంపీడీవో నరేందర్ రెడ్డి
-గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం
-ప్రతి గ్రామములో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి





యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 15):. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యాచారం మండల పరిషత్తులో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులతో యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ... వేసవికాలం రావడంతో గ్రామపంచాయతీలలో నీటి సమస్యలు రాకుండా సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయితీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో బోరు బావులు, పనిచేయునట్లు, రిపేరు ఉన్నట్లయితే సరి చేసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రతి ఇంటికి చెకప్ చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉప్పాదామి పనులు ప్రారంభించాలని ఈ జీఎస్ అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరెంట్ శైలజ, ఏపీవో లింగయ్య, సెక్రటరీలు, ఈజీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవలాల్ మహారాజ్

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

కౌన్సిలర్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు





కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 15)బీగిరిజనుల అభివృద్ధికి,వారి హక్కుల సాధన కోసం,తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు,గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై కొత్తూరు మున్సిపాలిటీలో మాందోని బాయ్ మైసమ్మ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .కుల,మతాలను ప్రోత్సహించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమాజంలో మనమంతా ఒక్కటే అన్న భావజాలాన్ని వెలుగెత్తి చెప్పిన గొప్ప యోగి అని అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని,అందరికీ ఆరాధ్యుడేనని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,అనిత శ్రీనివాస్ గౌడ్, హేమ దేవేందర్ ముదిరాజ్, మాధవి గోపాల్ గౌడ్,మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్, మాదారం అనురాధ కృష్ణ గౌడ్, యువ నాయకుడు శివ చారి, మాజీ వార్డ్ సభ్యుడు గోవింద్ నాయక్,సురేందర్,అంజి నాయక్, వీరమోని శ్రీను ముదిరాజ్,లక్ష్మయ్య,తుప్పర రవి,రాఘవేందర్,సాగర్,అనిల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవాది లక్ష్మీనారాయణ ను భారీ మెజార్టీతో గెలిపించండి

-ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా
-నామినేషన్ తేదీ 17/2/2025
-ఎన్నికలు తేదీ 4/ 3/ 2025
పోలింగ్ జరుగు స్థలం: వాసవి కళ్యాణ మండపం



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 15):. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా పోటీ చేయనున్న అమర వాది లక్ష్మీనారాయణ ను ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస గుప్తా పిలుపునిచ్చారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 17న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సభకు వేలాదిమంది ఆర్య వైశ్యులు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, మాజీ ప్రధాన కార్యదర్శిలు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ ఎన్నికలు చాలా కీలకమైనవి అన్నారు. ఆయనకు అపారమైన అనుభవం, సమర్ధవంతమైన నాయకత్వం, మచ్చలేని నాయకుడుగా గుర్తింపు ఉందని తెలియజేశారు. అటువంటి నాయకుడిని మార్చి 4న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటేసి గెలిపించాలని కోరారు.

## ప్రశాంతపురి తండాలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 15 చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం నాడు తండా వాసులు ఘనంగా నిర్వహించ ుకున్నారు. ప్రశాంతపురి తండా గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ%శీ% చేపట్టాలని గ్రామ పెద్దలు, గ్రామ ఉద్యోగస్తులు, గ్రామ ప్రజలు అందరూ కలిసి స్థలాన్ని పరిశీలించి గుడి నిర్మాణాన్ని చేపట్టాలని పెద్ద మనుషుల సమక్షంలో గ్రామ ప్రజలందరి సహకారంతో గుడి నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్, మండల విద్యాధికారి దశరథ నాయక్, దేవా నాయక్, రైల్వే ఉద్యోగి గోవర్ధన్ నాయక్, జగన్ నాయక్, శ్రీను నాయక్, ఇస్లావత్ పరమేష్ నాయక్, హచ్య నాయక్, సేవ్యా నాయక్, లచ్చిరాం నాయక్ ఇస్లావత్ నరసింహ్మా నాయక్, బాణావత్ మల్లేష్ నాయక్, బాణావత్ ప్రవీణ్, లాలూ నాయక్, జటావత్ రూప్ల నాయక్ గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మొండి గౌరెల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవం

-అధ్యక్షులుగా గుర్రం రాజేందర్ రెడ్డి
-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహా
నియామక పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 15):. మండల పరిధిలో మొండి గౌరెల్లి లో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రం రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మేకల రాములు, కుంటి ఐలేష్, ప్రధాన కార్యదర్శిగా ఎట్టి చిన్న నరసింహ, గడ్డం రాజశేఖర్, కోశాధికారి ప్రచార కార్యదర్శిగా ఎట్టి లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు, మొగిలి మైపాల్ రెడ్డి, కాకులారం వెంకటయ్య, మండల భానుచందర్, మండల నర్సింగ్, మల్లారెడ్డి, గుర్రం అశోక్, తాండ్ర యాదయ్య, గుడాల రాములు, మర్పల్లి బాలరాజు, తాండ్ర లక్ష్మయ్య, ఎట్టి జంగయ్య, బడే కుమార్, యాస ముత్యాలరెడ్డి, డీలర్ యాదయ్య, బూడిగ యాదయ్య, కమిటీని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ప్రజా సమస్యల పైన స్పందించి, ప్రజలకు అండగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవం,స్వామి కళ్యాణం ,పందెం బండ వృషభ రాజముల బలపదర్శనకు ఆహ్వానం





కేశంపేట్, సూర్య టుడే న్యూస్ (ఫిబ్రవరి 15): కేశంపేట్ గ్రామంలో 14 తేదీ ఫిబ్రవరి నుండి 20 తేదీ ఫిబ్రవరి వరకు జరుగుతున్న బ్రహ్మోత్సవం, మరియు స్వామికళ్యాణం, పందెం బండ వృషభ రాజముల బలప్రదర్శన, భజన పోటీలు శ్రీఅలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక..
శ్రీ దవళ గిరి వెంకటేశ్వర స్వామి వారి పంచ రాత్రి మహోత్సవ కార్యక్రమాలకు రావలసిందిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను శనివారం షాద్ నగర్ పట్టణంలోమర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మరియు దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు మురళి మోహన్, గ్రామ పెద్దలు, నాయకులు ,కోడుపర్తి శ్రీకాంత్ రెడ్డి, మున్నూరు యుగంధర్, నక్క గోపాల్, నాయకులు భక్తులు. ఆహ్వానించారు.

## శ్రీఅలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక..



శ్రీ దవళ గిరి వెంకటేశ్వర స్వామి.. (కేశంపేట్)షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి కేశంపేటలో వెలసిన శ్రీ అలవేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వానం శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి జాతరకు శ్రీ స్వామివారి కళ్యాణం కు బండ వృషభ రాజముల బలపదర్శన, భజనకు రావాలని ఆహ్వాన పత్రిక అందించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు మరియు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి .. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక శనివారం షాద్ నగర్ లో అందజేసిన కేశంపేట్ తాజా మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి .వెంకట్ రెడ్డి, మరియు దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు మురళి మోహన్ గ్రామ పెద్దలు, నాయకులు , గోపాల్, యుగంధర్, శేఖర్, ప్రణీత్ రెడ్డి, శంకర్ నాయక్ , లు ఆహ్వాన పత్రిక అందించారు.

## దైవ చింతన తో మానసిక ప్రశాంతత

కుటుంబ సమేతంగా దైవదర్శనం చేసుకున్న కంకణాల ప్రవీణ- వెంకటరెడ్డి.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 15
దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో సాయినాథున్ని కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శనం చేసుకొన్నారు.ద్కెవ దర్శనం మనసుకు ఉల్లాసాన్ని, సంతోషాన్ని కలిగించిందన్నారు. కొత్త ఉత్సాహం,ఉత్తేజం నిలువెల్లా నింపింది. ద్కెవ సన్నిధి మా అందరికీ మధురానుభూతి కలిగించిందన్నారు. అనంతరం ఆలయ పాలకవర్గం శాలువాలతో సన్మానించారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 ఫిబ్రవరి 2025

# వ్యక్తిగత పంచాయతీలను రాజకీయాలకు వాడుకోవాలని చూడడం దురదృష్టకరం

**కొరిమి ఓంకారము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**



చండూర్ ఫిబ్రవరి 15 (సూర్య టుడే):
సాధారణ ఆటోమొబైల్ వ్యాపారం చేసే మహేష్ పై దౌర్జన్యంగా, దుర్భాషలాడి, విచక్షణా రహితంగా కొట్టి, చంపుతామని బెదరించి, భయభ్రాంతులకు గురిచేసిన బిఆర్ఎస్ నాయకుడు అన్నెపర్తి శేఖర్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు లో బాగంగా అరెస్టు చేస్తే, మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పోలీసులను అభినందించకుండా, దీనిని మా ప్రియతమ నాయకులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఆపాదిస్తూ, రాజకీయాలకు వాడుకోవాలని చూడడం దురదృష్టకరం.అంటే మీ బిఆర్ఎస్ పార్టి నాయకులు అమాయక ప్రజల పై దౌర్జన్యాలు చేస్తే పోలీసులు చూస్తూ వూరుకోవాల? మీ పార్టీ అధికారం లో వున్నపుడు ప్రతిపక్ష పార్టీ నాయకులను బెదరించి,తప్పుడు కేసులు పెట్టించి మీ పార్టీలో చేర్చుకున్నారు.ఇపుడు మిరంటున్న బిఆర్ఎస్ నాయకుడు అన్నెపర్తి శేఖర్ ఏ పార్టీలో కౌన్సిలర్ గా గెలిచినాడో అపుడే మరచి పోయారా? మీరు చేసిన విధంగా అందరూ చేస్తారనుకోవడం మీ మూర?త్వం. మా నాయకుడు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి పదవులు పూచిక పుల్లతో సమానం. మునుగోడు నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలు తెచ్చి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాత్రాంగాన్ని మునుగోడు నియోజక వర్గ ప్రజల కాళ్ళ వద్దకు తెచ్చి, నియోజక వర్గ అభివృద్ధి కోసం సుమారు 500 కోట్లకు పైగా నిధులు తెచ్చారు. మా నాయకుడు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఏనాడు కూడా మంత్రి పదవి అడగ లేదు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలిచి మంత్రి పదవి ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. గత పార్లమెంటు ఎన్నికల ముందు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇంటికి వచ్చి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం చెప్పిన విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. పదవి వున్నా లేకున్నా పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడే వ్యక్తి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అధికారం లేక పోయే సరికి మతిభ్రమించి మీరు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోమటి రెడ్డి అభిమానులు చూస్తూ వూరుకోబోరని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శుజావుద్దిన్, మాజీ సర్పంచ్ భూతరాజ్ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు కడారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలి..

**- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**





(నందిగామ సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 15)
శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నందిగామ మండలం తాటిగడ్డ తాండలో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై భవాని మాత మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలు నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, భద్రు నాయక్, శ్రీను నాయక్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు

# యజమాన్యపు నిర్లక్ష్యానికి బలవుతున్న నిండు ప్రాణాలు

**- వినాయక స్టీల్ పరిశ్రమలో వ్యక్తి మృతి**
**--అనునిత్యం ప్రమాదాల ఒడిలో వినాయక పరిశ్రమ**
**-మృతుడు ఒరిస్సా రాష్ట్రాన వ్యక్తి**
**-పట్టించుకునే నాధులే కరవయ్యారు**

కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి15)
వినాయక స్టీల్ పరిశ్రమ నిత్యం కార్మికుల ప్రమాదాల అడ్డగా మారింది. సేఫ్టీ ప్రికాషన్స్ వాడకపోవడం కంపెనీ యజమాన్యం కార్మికుల పట్ల 8 గంటల డ్యూటీ చేయాల్సిన వ్యక్తులను, 12 గంటలు డ్యూటీ చేయించడం. ద్వారా కార్మికులకు విశ్రాంతి లేకపోవడంతో అను నిత్యం కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు. కంపెనీ యజమాన్యం పనిచేసే కార్మికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు కాబట్టి కార్మికుల శ్రమను, దోచుకుంటూ వాళ్ల ప్రాణాలను బలిగొంటున్నారు. శనివారం ఉదయం ప్రీతం కుమార్ , వయసు (19) వృత్తి ఎలక్ట్రిక్ వర్క్, ఒరిస్సా రాష్ట్రం. 45 రోజుల క్రితం కొత్తూరుకు వచ్చి తన తండ్రి పనిచేసే వినాయక స్టీల్ కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ శనివారం ఉదయం 11. గంటల 40 నిమిషాలకు ప్రమాదవశాత్తు సి టి సి మీద నుండి. కింద పడగా, మూతికి, ముక్కుకు బలమైన రక్త గాయాలయి. అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్స్ తెలియపరిచినారు. మృతుని తండ్రి విద్యాధర బెహరా (54)బీ నివాసం న్యూ భరత్ నగర్ కాలనీ కొత్తూరు మునిసిపాలిటీ లో నివాసం ఉంటున్నాడు. తండ్రి విద్యాధర బెహరా ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి. విచారణ జరుపుతున్నట్లు, కొత్తూరు సీఐ నరసింహారావు తెలియజేశారు.

# షాద్ నగర్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

- **షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
- **శ్రీ సంత్ సేవాలాల్ గత ఏడాది వేడుకల నిధులు రూ. 1లక్షా 91వేల చెక్కు ఎమ్మెల్యే అందజేత**
- **గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి**
- **షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**









షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 15):సమాజంలో నీతి నిజాయితీ, నమ్మకానికి మారుపేరు గిరిజన ప్రజలని, వారితో తాను స్వయంగా స్నేహం చేసి చూస్తున్నానని వారు మాటిస్తే తప్పరని షాద్ నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.
గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని సేవాలాల్ గిరిజన ఆలయంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ డివిజన్ అధికారిని ఎన్.ఆర్ సరిత ఆధ్వర్యంలో ఆయా మండలాలకు చెందిన తహాసిల్దార్లు, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, గిరిజన నాయకులు మిట్టు నాయక్, రమావత్ రాజు నాయక్, చైర్మన్ డి రాజు నాయక్,
మంగులాల్ నాయక్, రఘు నాయక్, శ్రీను నాయక్, నెహ్రూ నాయక్ తదితర గిరిజన ఉద్యోగస్తులు, రామ్ సింగ్ నాయక్, అరుణకుమారి, డాక్టర్ చందులాల్, డాక్టర్ విజయ, సోమ్లా నాయక్, విజయ, ధర్మానాయక్, లక్ష్మి, తౌర్య నాయక్, శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అదేవిధంగా సిపిఎం నేత రాజు నాయక్ ఈశ్వర్ నాయక్, శ్రీను నాయక్, తదితర పార్టీలకు చెందిన గిరిజన నాయకులు సైతం పెద్ద ఎత్తున హాజరయ్యారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంగా మాట్లాడుతూ... కొందరు దుర్మార్గులు గిరిజన నాయకుల మధ్య రాజకీయ విభేదాలు సృష్టించి వారి స్వార్థ అవసరాల కోసం వాడుకున్నారని దుమ్మెత్తి పోశారు. గత పది ఏళ్లలో గిరిజనుల జీవితాల్లో వారి అభివృద్ధిలో ఏం మార్పు వచ్చిందని ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతాప్ రెడ్డి ఇక్కడ 2000 చదరపు గజాల స్థలం ఇచ్చారని, ఆ తర్వాత కాంగ్రెస్ కార్యకర్త డి రాజు నాయక్ 6:30 లక్షలు పెట్టి ఇందులో గుడి కట్టారని ఇంకా మరెందరో సహకరించి ఆలయ అభివృద్ధికి కృషి చేశారని, కానీ గత పది సంవత్సరాలలో ఒక్క పని కూడా జరగలేదని ఇది చాలా బాధాకరమని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోరుకుంటే ఎందుకు మార్పు ఇక్కడ జరగలేదని ప్రశ్నించారు. కొందరు తెల్ల దుస్తులు ధరించి గిరిజన నేతల ముసుగులో పెద్దపెద్ద మాటలు హొటల్లో కూర్చొని మాట్లాడుతుంటారని ఎద్దేవా చేశారు. తను రాజకీయం చేయడం లేదని అన్నారు .కానీ జరుగుతున్న పరిణామాలు చూసి ఆవేదన చెందుతున్నానని శంకర్ ఆవేదన చెందారు . వచ్చే సేవాలాల్ జయంతి నాటికి ఇక్కడ పూర్తిగా రూపురేఖలు మార్చి చూపిస్తానని శంకర్ సవాల్ విసిరారు.గిరిజన నాయకుల్లో ఉద్దండులైన కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి అక్కడ ఊగిసలాడుతున్నారని ఎమ్మెల్యే శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం గిరిజనుల సభలు సమావేశాల కోసం వీళ్లను వాడుకుంటున్నారని అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు జాతి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కార్యదీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తను గొప్ప మాటలు మాట్లాడనని చేసేదే చెబుతానని చేసి చూపిస్తాను అని శంకర్ సవాల్ విసిరారు. గత పదేళ్లలో గిరిజనుల అభివృద్ధి నియోజక వర్గంలో కాగితాలకు ప్రొజెటింగ్ లకు మాత్రమే పరిమితం చేశారని అన్నారు. ఎక్కడ చూసినా అభివృద్ధికి నిధులు ఖర్చు చేయకుండా కేవలం ప్రొసీడింగులు మాత్రమే ఇచ్చారని క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆవేదన చెందారు. గత ప్రభుత్వం తండాల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని అన్నారు. అంతేకాదు ఏ తాండ లో నైనా ఒక ఉద్యోగం ఇచ్చారా అదే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో ..లేదా..తండాకు ప్రత్యక్షంగా వెళ్లి చూపిస్తానని సవాల్ విసిరారు.
గిరిజనులకు మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ గిరిజనులకు అసైన్డ్, భూధాన్, సీలింగ్ భూములను పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారికి మొదట పక్క గృహాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈనాడు గిరిజనులు విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారంటే అది కాంగ్రెస్ పార్టీ చలువేనని అన్నారు. గిరిజనులకు గౌరవ మర్యాదలు ఇచ్చింది తమ ప్రభుత్వం అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రతి జిల్లాకు రెండు కోట్ల గిరిజన అభివృద్ధి నిధులు ఇచ్చామని, సంతు సేవాలాల్ జయంతిని గిరిజనులకు సెలవుదినంగా ప్రకటించామని అన్నారు. తెలంగాణ నినాదాన్ని సెంటిమెంటును అడ్డంపెట్టుకుని ఎంత మంది జీవితాలు బాగుపడ్డాయో ప్రజలకు అందరికీ తెలుసని, కాంగ్రెస్ పార్టీ అలా చెయ్యదు అని అన్%ౌఅన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం తో సహా తాను కూడా గిరిజన ప్రజల చెప్పుచేతుల్లో ఉంటామని ఎమ్మెల్యే శంకర్ భావోద్వేగంగా మాట్లాడారు. గిరిజనులు నమ్మితే ప్రాణం ఇచ్చే వారిని నీతి నిజాయితీ సాహసాలకు వారు మారుపేరని అలాంటి కల్మషం లేని గిరిజన ప్రజల అభివృద్ధి కోసం తాము వారి చెప్పు చేతుల్లోనే ఉంటామని ఎమ్మెల్యే శంకర్ సంచలన ప్రసంగం చేశారు. తను గిరిజనుల తో రాజకీయాలు చేయనని వారంటే తనకు చాలా ఇష్టమని శంకర్ అన్నారు.
గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రభుత్వ పాఠ్యాంశాలలో చేర్చాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకులు కార్యకర్తలు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఆనాడు కొండల, అడవుల్లో ఉన్న వారే నేడు సమాజంలో అత్యంత గౌరవ మర్యాదలు అందుకుంటున్నారని అన్నారు. అడువులు భూములే నేడు వారికి బంగారు భవిష్యత్తు ఇచ్చిందని అన్నారు.
ఆలయ కమిటీ చైర్మన్ డి రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మిట్టు నాయక్ మాట్లాడుతూ.. లంబాడి భాషను అధికారిక భాషగా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. చైర్మన్ రాజు నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఆర్డిఓ సరిత గిరిజనులకు సంబంధించిన ఒక లక్ష 91 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మార్వో పార్థసారధి మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుకుంటున్న అందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆదివాసి గిరిజన జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులు తమ ప్రజల అభివృద్ధి కోసం సొంత జండాలు కాకుండా ప్రజా ఎజెండాతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంగులాల్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన సోదరులు తమ కుటుంబాలతో కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్య యాదవ్. మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజు గౌడ్, విశ్వం,కే. చెన్నయ్య, ముబారక్, పార్టీ నాయకులు గిరిజన నాయకులు తులసి రామ్ రాథోడ్, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ గిరిజన మహిళ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పంచాయతీలను రాజకీయాలకు వాడుకోవాలని చూడడం దురదృష్టకరం

**కొరిమి ఓంకారము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**



చండూర్ ఫిబ్రవరి 15 (సూర్య టుడే):
సాధారణ ఆటోమొబైల్ వ్యాపారం చేసే మహేష్ పై దౌర్జన్యంగా, దుర్భాషలాడి, విచక్షణా రహితంగా కొట్టి, చంపుతామని బెదరించి, భయభ్రాంతులకు గురిచేసిన బిఆర్ఎస్ నాయకుడు అన్నెపర్తి శేఖర్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు లో బాగంగా అరెస్టు చేస్తే, మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పోలీసులను అభినందించకుండా, దీనిని మా ప్రియతమ నాయకులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఆపాదిస్తూ, రాజకీయాలకు వాడుకోవాలని చూడడం దురదృష్టకరం.అంటే మీ బిఆర్ఎస్ పార్టి నాయకులు అమాయక ప్రజల పై దౌర్జన్యాలు చేస్తే పోలీసులు చూస్తూ వూరుకోవాల? మీ పార్టీ అధికారం లో వున్నపుడు ప్రతిపక్ష పార్టీ నాయకులను బెదరించి,తప్పుడు కేసులు పెట్టించి మీ పార్టీలో చేర్చుకున్నారు.ఇపుడు మిరంటున్న బిఆర్ఎస్ నాయకుడు అన్నెపర్తి శేఖర్ ఏ పార్టీలో కౌన్సిలర్ గా గెలిచినాడో అపుడే మరచి పోయారా? మీరు చేసిన విధంగా అందరూ చేస్తారనుకోవడం మీ మూర?త్వం. మా నాయకుడు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి పదవులు పూచిక పుల్లతో సమానం. మునుగోడు నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలు తెచ్చి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాత్రాంగాన్ని మునుగోడు నియోజక వర్గ ప్రజల కాళ్ళ వద్దకు తెచ్చి, నియోజక వర్గ అభివృద్ధి కోసం సుమారు 500 కోట్లకు పైగా నిధులు తెచ్చారు. మా నాయకుడు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఏనాడు కూడా మంత్రి పదవి అడగ లేదు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలిచి మంత్రి పదవి ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. గత పార్లమెంటు ఎన్నికల ముందు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇంటికి వచ్చి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం చెప్పిన విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. పదవి వున్నా లేకున్నా పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడే వ్యక్తి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అధికారం లేక పోయే సరికి మతిభ్రమించి మీరు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోమటి రెడ్డి అభిమానులు చూస్తూ వూరుకోబోరని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శుజావుద్దిన్, మాజీ సర్పంచ్ భూతరాజ్ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు కడారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలి..

**- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**





(నందిగామ సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 15)
శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నందిగామ మండలం తాటిగడ్డ తాండలో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై భవాని మాత మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలు నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, భద్రు నాయక్, శ్రీను నాయక్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు

# యజమాన్యపు నిర్లక్ష్యానికి బలవుతున్న నిండు ప్రాణాలు

**- వినాయక స్టీల్ పరిశ్రమలో వ్యక్తి మృతి**
**--అనునిత్యం ప్రమాదాల ఒడిలో వినాయక పరిశ్రమ**
**-మృతుడు ఒరిస్సా రాష్ట్రాన వ్యక్తి**
**-పట్టించుకునే నాధులే కరవయ్యారు**

కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి15)
వినాయక స్టీల్ పరిశ్రమ నిత్యం కార్మికుల ప్రమాదాల అడ్డగా మారింది. సేఫ్టీ ప్రికాషన్స్ వాడకపోవడం కంపెనీ యజమాన్యం కార్మికుల పట్ల 8 గంటల డ్యూటీ చేయాల్సిన వ్యక్తులను, 12 గంటలు డ్యూటీ చేయించడం. ద్వారా కార్మికులకు విశ్రాంతి లేకపోవడంతో అను నిత్యం కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు. కంపెనీ యజమాన్యం పనిచేసే కార్మికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు కాబట్టి కార్మికుల శ్రమను, దోచుకుంటూ వాళ్ల ప్రాణాలను బలిగొంటున్నారు. శనివారం ఉదయం ప్రీతం కుమార్ , వయసు (19) వృత్తి ఎలక్ట్రిక్ వర్క్, ఒరిస్సా రాష్ట్రం. 45 రోజుల క్రితం కొత్తూరుకు వచ్చి తన తండ్రి పనిచేసే వినాయక స్టీల్ కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ శనివారం ఉదయం 11. గంటల 40 నిమిషాలకు ప్రమాదవశాత్తు సి టి సి మీద నుండి. కింద పడగా, మూతికి, ముక్కుకు బలమైన రక్త గాయాలయి. అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్స్ తెలియపరిచినారు. మృతుని తండ్రి విద్యాధర బెహరా (54)బీ నివాసం న్యూ భరత్ నగర్ కాలనీ కొత్తూరు మునిసిపాలిటీ లో నివాసం ఉంటున్నాడు. తండ్రి విద్యాధర బెహరా ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి. విచారణ జరుపుతున్నట్లు, కొత్తూరు సీఐ నరసింహారావు తెలియజేశారు.

# షాద్ నగర్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

**● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**● శ్రీ సంత్ సేవాలాల్ గత ఏడాది వేడుకల నిధులు రూ. 1లక్షా 91వేల చెక్కు ఎమ్మెల్యే అందజేత**
**● గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి**
**● షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**









షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 15):సమాజంలో నీతి నిజాయితీ, నమ్మకానికి మారుపేరు గిరిజన ప్రజలని, వారితో తాను స్వయంగా స్నేహం చేసి చూస్తున్నానని వారు మాటిస్తే తప్పరని షాద్ నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.
గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని సేవాలాల్ గిరిజన ఆలయంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ డివిజన్ అధికారిని ఎన్.ఆర్ సరిత ఆధ్వర్యంలో ఆయా మండలాలకు చెందిన తహాసిల్దార్లు, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, గిరిజన నాయకులు మిట్టు నాయక్, రమావత్ రాజు నాయక్, చైర్మన్ డి రాజు నాయక్,
మంగులాల్ నాయక్, రఘు నాయక్, శ్రీను నాయక్, నెహ్రూ నాయక్ తదితర గిరిజన ఉద్యోగస్తులు, రామ్ సింగ్ నాయక్, అరుణకుమారి, డాక్టర్ చందులాల్, డాక్టర్ విజయ, సోమ్లా నాయక్, విజయ, ధర్మానాయక్, లక్ష్మి, తౌర్య నాయక్, శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అదేవిధంగా సిపిఎం నేత రాజు నాయక్ ఈశ్వర్ నాయక్, శ్రీను నాయక్, తదితర పార్టీలకు చెందిన గిరిజన నాయకులు సైతం పెద్ద ఎత్తున హాజరయ్యారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంగా మాట్లాడుతూ... కొందరు దుర్మార్గులు గిరిజన నాయకుల మధ్య రాజకీయ విభేదాలు సృష్టించి వారి స్వార్థ అవసరాల కోసం వాడుకున్నారని దుమ్మెత్తి పోశారు. గత పది ఏళ్లలో గిరిజనుల జీవితాల్లో వారి అభివృద్ధిలో ఏం మార్పు వచ్చిందని ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతాప్ రెడ్డి ఇక్కడ 2000 చదరపు గజాల స్థలం ఇచ్చారని, ఆ తర్వాత కాంగ్రెస్ కార్యకర్త డి రాజు నాయక్ 6:30 లక్షలు పెట్టి ఇందులో గుడి కట్టారని ఇంకా మరెందరో సహకరించి ఆలయ అభివృద్ధికి కృషి చేశారని, కానీ గత పది సంవత్సరాలలో ఒక్క పని కూడా జరగలేదని ఇది చాలా బాధాకరమని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోరుకుంటే ఎందుకు మార్పు ఇక్కడ జరగలేదని ప్రశ్నించారు. కొందరు తెల్ల దుస్తులు ధరించి గిరిజన నేతల ముసుగులో పెద్దపెద్ద మాటలు హొటల్లో కూర్చొని మాట్లాడుతుంటారని ఎద్దేవా చేశారు. తను రాజకీయం చేయడం లేదని అన్నారు .కానీ జరుగుతున్న పరిణామాలు చూసి ఆవేదన చెందుతున్నానని శంకర్ ఆవేదన చెందారు . వచ్చే సేవాలాల్ జయంతి నాటికి ఇక్కడ పూర్తిగా రూపురేఖలు మార్చి చూపిస్తానని శంకర్ సవాల్ విసిరారు.గిరిజన నాయకుల్లో ఉద్దండులైన కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి అక్కడ ఊగిసలాడుతున్నారని ఎమ్మెల్యే శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం గిరిజనుల సభలు సమావేశాల కోసం వీళ్లను వాడుకుంటున్నారని అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు జాతి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కార్యదీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తను గొప్ప మాటలు మాట్లాడనని చేసేదే చెబుతానని చేసి చూపిస్తాను అని శంకర్ సవాల్ విసిరారు. గత పదేళ్లలో గిరిజనుల అభివృద్ధి నియోజక వర్గంలో కాగితాలకు ప్రొజెటింగ్ లకు మాత్రమే పరిమితం చేశారని అన్నారు. ఎక్కడ చూసినా అభివృద్ధికి నిధులు ఖర్చు చేయకుండా కేవలం ప్రొసీడింగులు మాత్రమే ఇచ్చారని క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆవేదన చెందారు. గత ప్రభుత్వం తండాల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని అన్నారు. అంతేకాదు ఏ తాండలో నైనా ఒక ఉద్యోగం ఇచ్చారా అదే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయెూ ..లేదా..తండాకు ప్రత్యక్షంగా వెళ్లి చూపిస్తానని సవాల్ విసిరారు.
గిరిజనులకు మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ గిరిజనులకు అసైన్డ్, భూధాన్, సీలింగ్ భూములను పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారికి మొదట పక్క గృహాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈనాడు గిరిజనులు విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారంటే అది కాంగ్రెస్ పార్టీ చలువేనని అన్నారు. గిరిజనులకు గౌరవ మర్యాదలు ఇచ్చింది తమ ప్రభుత్వం అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రతి జిల్లాకు రెండు కోట్ల గిరిజన అభివృద్ధి నిధులు ఇచ్చామని, సంతు సేవాలాల్ జయంతిని గిరిజనులకు సెలవుదినంగా ప్రకటించామని అన్నారు. తెలంగాణ నినాదాన్ని సెంటిమెంటును అడ్డంపెట్టుకుని ఎంత మంది జీవితాలు బాగుపడ్డాయో ప్రజలకు అందరికీ తెలుసని, కాంగ్రెస్ పార్టీ అలా చెయ్యదు అని అన్%ౌఅన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం తో సహా తాను కూడా గిరిజన ప్రజల చెప్పుచేతుల్లో ఉంటామని ఎమ్మెల్యే శంకర్ భావోద్వేగంగా మాట్లాడారు. గిరిజనులు నమ్మితే ప్రాణం ఇచ్చే వారిని నీతి నిజాయితీ సాహసాలకు వారు మారుపేరని అలాంటి కల్మషం లేని గిరిజన ప్రజల అభివృద్ధి కోసం తాము వారి చెప్పు చేతుల్లోనే ఉంటామని ఎమ్మెల్యే శంకర్ సంచలన ప్రసంగం చేశారు. తను గిరిజనుల తో రాజకీయాలు చేయనని వారంటే తనకు చాలా ఇష్టమని శంకర్ అన్నారు.
గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రభుత్వ పాఠ్యాంశాలలో చేర్చాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకులు కార్యకర్తలు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఆనాడు కొండల, అడవుల్లో ఉన్న వారే నేడు సమాజంలో అత్యంత గౌరవ మర్యాదలు అందుకుంటున్నారని అన్నారు. అడువులు భూములే నేడు వారికి బంగారు భవిష్యత్తు ఇచ్చిందని అన్నారు.
ఆలయ కమిటీ చైర్మన్ డి రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మిట్టు నాయక్ మాట్లాడుతూ.. లంబాడి భాషను అధికారిక భాషగా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. చైర్మన్ రాజు నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఆర్డిఓ సరిత గిరిజనులకు సంబంధించిన ఒక లక్ష 91 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మార్వో పార్థసారధి మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుకుంటున్న అందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆదివాసి గిరిజన జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులు తమ ప్రజల అభివృద్ధి కోసం సొంత జండాలు కాకుండా ప్రజా ఎజెండాతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంగులాల్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన సోదరులు తమ కుటుంబాలతో కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్య యాదవ్. మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజు గౌడ్, విశ్వం,కే. చెన్నయ్య, ముబారక్, పార్టీ నాయకులు గిరిజన నాయకులు తులసి రామ్ రాథోడ్, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ గిరిజన మహిళ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 ఫిబ్రవరి 2025

## ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఓమహిళను కాపాడిన ఇద్దరు పోలీసులు

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 15

ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఓమహిళను కాపాడిన ఇద్దరు పోలీసులు అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఒక మహిళ నిండు ప్రాణాన్ని కాపాడి, సమయానికి స్పందించి వృత్తిధర్మాన్నే కాదు.. మానవత్వాన్ని చాటుకున్న ఆ ఇద్దరిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ మదన్ గోపాల్, డ్రైవర్ గా రాజు, ఇద్దరు విధులు నిర్వర్తిస్తున్నారు. రోజువారీ లాగే పెట్రో మొబైల్ విధులు నిర్వహిస్తుండగా శుక్రవారం రాత్రి 8: 42 గంటలకు డయల్ 100కు ఒక సమాచారం అందింది. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద ఒమహిళ ఆత్మహత్యకు పాల్పడుతుందని వచ్చిన ఆ సమాచారంతో వెంటనే స్పందించారు కానిస్టేబుళ్ళు మదన్ గోపాల్, రాజు. 8:46 నిమిషాలకు హుటాహుటిన చెరువు వద్దకు చేరుకుని స్థానికుల సహాయంతో ఆమెను రక్షించి పోలీస్ పెట్రో మొబైల్ లో గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించి ఆమె నిండుప్రాణాలు కాపాడారు. డాక్టర్ చేసిన చికిత్స అనంతరం ఆమె వివరాలు తెలుసుకోగా ఏలేటి జంగమ్మ వయసు 38 ఇబ్రహీంపట్నం అని తెలిసిందన్నారు.సమాచారం అందుకున్న మా సిబ్బంది సమయానికి చెరువు వద్దకు చేరుకొని జంగమ్మ ప్రాణాలను కాపాడారని విధుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేశారని ఏసీపీ కేపీవీ రాజు, సిఐ జగదీష్ కానిస్టేబుల్ మదన్ గోపాల్, డ్రైవర్ రాజులను అభినందించారు.

## దేన్యతండాలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 15

చింతపల్లి మండలం దేన్యతండా గ్రామపంచాయతీ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీ శ్రీ,శ్రీ, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని శనివారం నాడు తండా గిరిజన సోదరులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రమావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ బంజార గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆయన జయంతి వేడుకలను శనివారం స్థానిక గిరిజన సోదరులతో సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించామన్నారు. బంజారా గిరిజనుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి దేన్య తండా గ్రామ పెద్దలు రామావత్ హరి నాయక్, మోత్య నాయక్, బగ్గ రామావత్ నగేష్ నాయక్, ధర్మానాయక్, జగన్ నాయక్ ,బసు నాయక్, హనుమాన్ నాయక్,హేమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 15:చింతపల్లి మండల కేంద్రంలోని సొల్లేటి నారాయణ చారి గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, పొలగోని మమత రాజేష్ గౌడ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఈచిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కనీ పెంచిన తల్లిదండ్రులను కనికరం లేకుండా గెంటేస్తున్న పరిస్థితులు నేడు కదలేని స్థితిలో ఉన్న వృద్ధులకు సేవలు చేసేందుకు ఎంతో ఓపిక, సహనం కావాలని ఇలాంటి సేవలు ఆదర్శ వృద్ధాశ్రమ నిర్వాహకులు సొల్లేటి నారాయణ చారి ఆచరిస్తున్నాడని అన్నారు.పండుటాకులకు చరమాంకంలో చేరదీయడం అభినందనీయమని, ఇలాంటి తరుణంలో వృద్ధులను చేరదీసి తల్లిదండ్రుల్లా చూసుకుంటున్న ఆశ్రమ యజమానిని అభినందించారు.జీవితం చివరిదశలో ఉన్నవృద్ధులకు అండగా నిలవాలని, ఆర్థిక భారంఅయినప్పటికీ సేవా భావంతో వృద్ధాశ్రమం తగిన సౌకర్యాలతో నిర్వహిస్తున్నానని నారాయణ చారి అన్నారు. అనంతరం వృద్ధుల తో రాజేష్ మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందుకు ఎన్నో చేస్తామని. ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి నిరుపేదలు,వృద్ధులు,వికలాంగులకు సేవలు అందించాలని పోలగోని రాజేష్ గౌడ్ కోరారు.

# ఆరుట్ల యూత్ కాంగ్రెస్ టికెట్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం

## ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి





మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 15 శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు శనివారం నాడు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి హాజరయ్యారు.యూత్ కాంగ్రెస్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు స్పాన్సర్స్ (బహుమతి పదాతలు) సహకారం అందించారు.

1.మొదటి బహుమతి 20,000
శ్రీరామ్ యూత్ కు స్పాన్సర్ సుంకరి జయంత్ గౌడ్ 2. రెండవ బహుమతి 15,000 పాండవ సేన క్లబ్ స్పాన్సర్ మారగోని మాసయ్య గౌడ్.
3. మూడవ బహుమతి 10,000 విశ్వకర్మ టీం స్పాన్సర్ గుడ్డిమల్ల చంద్రయ్య.
4. నాలుగవ బహుమతి 5000 యువసేన యూత్ స్పాన్సర్ మార సురేష్.
5. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 2222 కందల భాష స్పాన్సర్ ఎన్నుదుల సురేష్.
6. బెస్ట్ బ్యాట్స్మెన్ నీళ్ల శివ 1555 స్పాన్సర్ రాఘవ కురుమ.
7. బెస్ట్ బౌలర్ బూతరాజు రాకేష్ 1555 స్పాన్సర్ రావుల నాగరాజు. బహుమతులు అందించారు.

యూత్ కాంగ్రెస్ ఆర్గనైజర్స్ కు పూర్తి సహకారం అందించినటువంటి
ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేశ్ , వస్పరీ కుమార్,బుట్టి కృష్ణ ,మార లక్ష్మణ్ ,
ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అను నిత్యం తోడుగా ఉండి, పూర్తి సమయాన్ని వెచ్చించి మమ్మల్ని ముందుకు నడిపించినందుకు యూత్ కాంగ్రెస్ ఆర్గనైజర్స్ టీం తరపున
ప్రత్యేకంగా హృదయపూర్వక
ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,
రాష్ట్ర నాయకులు శ్రీ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,
ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేశ్, మాజీ ఎంపిటిసి కావాలి శ్రీనివాస్ ముదిరాజ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు భాషయ్య, సెక్రెటరీ రమేష్ ముదిరాజ్ ,
గుడ్డి మల్లి చంద్రయ్య ముదిరాజ్,మారగోని మాసయ్య గౌడ్,సుంకరి జయంత్ గౌడ్,
రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పోలామోని రామకృష్ణ, ఎన్ను భారత్ రెడ్డి,రమేష్,
ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరె సికిందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాఘవ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు,బుట్టి కృష్ణ,చెరుకు నరసింహ్మ, అంతటి రాజు గౌడ్,మార లక్ష్మణ్,కోరే బాబు, అంతటి రాజు గౌడ్, చిందం ఐలయ్య,వస్పరి కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఎన్నుదుల సురేష్, ఉపాధ్యక్షులు తలారి కృష్ణ, తవిటి యాదగిరి, బుట్టి జంగయ్య,జి.శ్రీనివాస్, జి.గిరి ప్రసాద్,సిహెచ్. శంకర్ ముదిరాజ్,గోపాల్, పూజారి ప్రభాకర్,నూక%శీ% రాయుడు, దూసరి రాజు ,జిలమోని శ్రీనివాస్,అడేపు మధు కుమార్ ,చిమార్ల గణేష్,
యూత్ కాంగ్రెస్ సభ్యులు బూరాన్ ,నరేందర్ రెడ్డి, వంశీ ,పంబాల శివ, శ్రావణ్ కుమార్, దాసరమోని సాయి కుమార్,కావాలి కుమార్, ఆవా శ్రీశైలం, పంబాల కిషోర్, చింద%శీ% శ్రీకాంత్ ,బస్సు వంశీ ,నుకం శివ, టిల్లు ...
కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు వివిధ యువజన సంఘాల నాయకులు,
ఆరుట్ల యూత్
కాంగ్రెస్ అధ్యక్షులుఅశోక్ ముదిరాజ్,
యూత్ కాంగ్రెస్-ఆర్గనైజర్స్ టీమ్ పాల్గొన్నారు.

# ఈనెల 20నుండి జరిగే సిపిఐ గ్రామ శాఖ మహాసభలను జయప్రదం చేయండి

**- జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలి.**

**-- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి.**




దేవరకొండ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1ఈనెల 20నుండి జరిగే సిపిఐ గ్రామ శాఖ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేవరకొండ స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో సిపిఐ దేవరకొండ మండల కౌన్సిల్ సభ్యుల సమావేశం మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్లా నర్సింహ్మ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానలలో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కార ంలో ముందుండాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు ఇచ్చే పక్రియ వెంటనే చేపట్టి అర్హులైన వారికి ఇవ్వాలని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశ ంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు వలమల్ల ఆంజనే యులు, జూలూరి వెంకట్రాములు,గంగిడి రాంరెడ్డి, నీలా వెంకటయ్య,ఎండి మైనోద్దీన్,కిన్నెర యాదయ్య ,సిపిఐ,మండల కౌన్సిల్ సభ్యులు జక్కా మాధవరెడ్డి,శ్రీపతి భూపాల్ రెడ్డి,కాటం గోవర్ధన ,తోటపల్లి నాగేష్, జూలూరి జ్యోతిబస్,కిన్నెర బారిముల ు,కందుకూరి శ్రీను, ఏశామోని మల్లేష్, గంగలి పార్వతాలు, సంకెపల్లి మోహన్ రెడ్డి, కానమోని వెంకటయ్య, పాత్లావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకుడైన అన్నేపర్తి శేఖర్ అక్రమంగా అరెస్టు ను తీవ్రంగా ఖండించిన - బిఆర్ఎస్ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 15 (సూర్య టుడే): చండూరు మున్సిపాలిటీ నాలుగో వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్, మాజీ జడ్పిటిసి సంతోష భర్త అన్నెపర్తి శేఖర్ ని అర్ధరాత్రి రెండు గంటలకు గుర్తు తెలియని వ్యక్తులుగా ఇంట్లో చొరబడి అరెస్ట్ చేసిన ట్రాన్స్పోర్ట్ పోలీసుల విధానాన్ని చండూర్ మున్సిపాలిటీ 4వ వార్డు అధ్యక్షులు ఇర్గి రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ....... దళిత నాయకుడైన అన్నెపర్తి శేఖర్ ఎదుగుదలను ఓర్వలేక అక్రమంగా అరెస్టు చేయడం సరి కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కూని అవుతుందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ పార్టీకి సొంతం కాదని శాశ్వత ప్రభుత్వంలో ఏ రాజకీయ పార్టీలు ఉండవని అన్నారు.అధికార దాహం మితి మీరితే ప్రజలు తిరగబడే రోజులు వస్తయని అన్నారు. మాజీ తాజా కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ అరెస్టు విధానాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు, బెదిరింపులకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భయపడే ప్రసక్తే లేదని అన్నారు.

## విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ..



చండూర్ ఫిబ్రవరి 15 (సూర్య టుడే): చండూరు మున్సిపాలిటీ లో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి వి. సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు అయిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు బిక్షపతి, నరేందర్, సాయి శిరీష, విజయలక్ష్మి, సారమ్మ, ప్రమీల, విద్యార్థులు, పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ గండు శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16
ఫిబ్రవరి 2025

# ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 15:

చింతపల్లి మండల కేంద్రంలోని సొల్లేటి నారాయణ చారి గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, పొలగోని మమత రాజేష్ గౌడ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఈచిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కనీ పెంచిన తల్లిదండ్రులను కనికరం లేకుండా గెంటేస్తున్న





పరిస్థితులు నేడు కదలేని స్థితిలో ఉన్న వృద్ధులకు సేవలు చేసేందుకు ఎంతో ఓపిక, సహనం కావాలని ఇలాంటి సేవలు ఆదర్శ వృద్ధాశ్రమ నిర్వాహకులు సొల్లేటి నారాయణ చారి ఆచరిస్తున్నాడని అన్నారు.పండుటాకులకు చరమాంకంలో చేరదీయడం అభినందనీయమని, ఇలాంటి తరుణంలో వృద్ధులను చేరదీసి తల్లిదండ్రుల్లా చూసుకుంటున్న ఆశ్రమ యజమానిని అభినందించారు.జీవితం చివరిదశలో ఉన్నవృద్ధులకు అండగా నిలవాలని, ఆర్థిక భారం అయినప్పటికీ సేవా భావంతో వృద్ధాశ్రమం తగిన సౌకర్యాలతో నిర్వహిస్తున్నానని నారాయణ చారి అన్నారు. అనంతరం వృద్ధుల తో రాజేష్ మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందుకు ఎన్నో చేస్తామని. ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు



వచ్చి నిరుపేదలు,వృద్ధులు,వికలాంగులకు సేవలు అందించాలని పోలగోని రాజేష్ గౌడ్ కోరారు.



సూర్య తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 ఫిబ్రవరి 2025




## గుడ్ న్యూస్.. తగ్గనున్న వంట నూనెల ధరలు





అయితే వీటి ధరలు ఎప్పుడు తగ్గే అవకాశం ఉంది. ఏంటనే విషయాలను ఇక్కడ చూద్దాం. విదేశీ మార్కెట్లలో నూనె గింజల ధరలు పెరిగినప్పటికీ, దేశీయ మార్కెట్లో పలు రకాల నూనె గింజల ధరలు తగ్గిపోయాయి. శుక్రవారం, దేశీయ మార్కెట్లో దాదాపు అన్ని నూనె గింజల ధరలు పెరిగాయి. కానీ వీటి పంట ఉత్పత్తులు మాత్రం కనీస మద్దతు ధర (%మీఎ్రా%) కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతున్నాయి. దిగుమతిదారులు దిగుమతి చేసుకున్న సోయాబీన్ డీగమ్ ఆయిల్‌ను దిగుమతి ఖర్చు కంటే 4-5 శాతం తక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇది నిధుల సమస్యల కారణంగా జరుగుతుందని చెబుతున్నారు.

**తగ్గిన ధరలు..**
సోయాబీన్ కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 4,892గా ఉంది. కానీ స్పాట్ మార్కెట్‌లో ఈ ధర 15-18 శాతం తక్కువగా, అంటే క్వింటాలుకు దాదాపు రూ. 4,000కి సేల్ చేస్తున్నారు. మరోవైపు పొద్దుతిరుగుడు పంట %మీఎ్రా% కంటే 20 శాతం తక్కువ ధరకు అమ్ముడవుతోంది. వేరుశనగ పంట కూడా %మీఎ్రా% కంటే 22-23 శాతం తక్కువ ధరకు సేల్ చేస్తున్నారు. అయితే ఆవాల విషయంలో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. మార్కెట్ డిమాండ్, సరఫరా నియమం ప్రకారం ఈ వ్యాపారం కొనసాగుతోందని అంటున్నారు.

**వీటి రేట్లు మాత్రం..**
మరోవైపు గత మూడు రోజుల్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి ధరను రూ. 225 పెంచింది. స్పాట్ ధరల్లో బలం ఉన్నప్పటికీ, పత్తి గింజల కేక్ ధరలు గురువారం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో దాదాపు అర శాతం తగ్గాయి. నేడు దాదాపు ఒక శాతం తగ్గాయి. హర్యానా, పంజాబ్‌లలో పత్తి విత్తనాల ధరలు ఎక్కువగా ఉన్నందున వీటి ధరలు తగ్గలేదు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశీయ మార్కెట్లో నూనె గింజల ధరలు పెరిగినా, పంట ఉత్పత్తులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతున్నట్లు కనిపిస్తుంది. ఇది రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వంట నూనె ధరలు తగ్గుతాయా లేదా అనే ప్రశ్న వస్తుంది.

## నిధుల ఉపసంహరణపై ఆర్‌బీఐ ఆంక్షలు..
### ఇబ్బంది పడుతున్న కస్టమర్లు




భారతీయ రిజర్వ్ బ్యాంక్ అకస్మాత్తుగా ఓ బ్యాంకు నిధుల ఉపసంహరణపై ఆంక్షలు విధించింది. దీంతో ఈ బ్యాంక్ కస్టమర్లు భయాందోళన చెందుతున్నారు. అసలు ఏం జరిగిందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. నిధుల ఉపసంహరణపై ఆర్‌బీఐ ఆంక్షలు.. ఇబ్బంది పడుతున్న కస్టమర్లుదేశంలోని బ్యాంకింగ్ రంగంలో కొన్ని సందర్భాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఇవి సాధారణ ప్రజలకు ఆందోళన కలిగిస్తాయి. ఇప్పుడు కూడా అలాంటిదే జరిగింది. ఎందుకంటే ముంబైకి చెందిన న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ కస్టమర్లు కూడా ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ఈ బ్యాంకుపై అనేక కఠినమైన ఆంక్షలు విధించింది. దీంతో కస్టమర్లు తమ సొంత డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతి లేదని ప్రకటించారు. అయితే ఈ ఆంక్షలు ఎందుకు విధించారు, ఎంటనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం..**
రూల్స్ ప్రకారం న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇకపై కొత్త రుణాలు ఇవ్వడం, పాత రుణాలను పునరుద్ధరించడం, కొత్త డిపాజిట్లను అంగీకరించడం వంటి కార్యకలాపాలను కొనసాగించలేరు. బ్యాంకు ఆర్థిక స్థితి, పర్యవేక్షణ సమస్యలను పరిగణనలోకి తీసుకుని ఈ చర్యలు తీసుకున్నారు.

బ్యాంకు ద్రవ్యత పరిస్థితి సంతృప్తికరంగా లేకపోవడం వల్ల డిపాజిటర్ల డబ్బు ప్రమాదంలో పడినట్లుతెలిపింది.

## బ్రియాన్ బెన్నెట్ అద్భుతమైన సెంచరీ




హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో 21 ఏళ్ల యువ ఆటగాడు ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపోయేలా చేశాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి.. తన జట్టుకు మంచి విజయాన్ని అందించాడు. ఆ ఆటగాడు మరెవరో కాదు.. బ్రియాన్ బెన్నెట్. ఈ జింబాబ్వే యువ ఓపెనర్.. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అద్భుత సెంచరీ సాధించాడు. బెన్నెట్ తన బ్యాట్‌తో ఏకంగా 169 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో జింబాబ్వే 299 పరుగులు చేసింది. 103 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు బెన్నెట్. బెన్నెట్ తన ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు, 20 ఫోర్లు బాదేశాడు. అంటే అతడు తన ఇన్నింగ్స్‌లో బౌండరీల రూపంలోనే 98 పరుగులు చేశాడు.

బెన్నెట్ ఒక్కడే కాదు.. కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ కూడా అర్ధ సెంచరీ సాధించాడు. అతడు 61 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జింబాబ్వే మిడిల్ ఆర్డర్ మాత్రం విఫలమైంది. సికందర్ రాజా 8 పరుగులు చేయగా, మాధవీరే కూడా 8 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే ఎర్విన్, బెన్నెట్ కారణంగా జింబాబ్వే 299 పరుగుల గౌరవ ప్రదమైన స్కోర్ చేయగలిగింది.

ఐర్లాండ్‌పై బ్రియాన్ బెన్నెట్ 169 పరుగులు చేసి అరుదైన రికార్డు సృష్టించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ వన్డేలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన జింబాబ్వే ఆటగాడిగా నిలిచాడు. ఈ ప్రపంచ రికార్డు ఇంతకముందు పాల్ స్టిర్లింగ్ పేరిట ఉంది. ఈ ఐరిష్ ఆటగాడు కేవలం 20 సంవత్సరాల 4 రోజుల వయసులో 150 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. దీంతో ఇప్పుడు ఆ రికార్డును బెన్నెట్ బద్దలు కొట్టాడు. జింబాబ్వే తరపున వన్డే సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా కూడా బ్రియాన్ బెన్నెట్ సాధించాడు. ఈ ఆటగాడు 21 సంవత్సరాల 96 రోజుల వయసులో సెంచరీ కొట్టాడు.

## భారత క్రికెటర్లతో ఫ్రెండ్లీగా ఉండొద్దు

**పాక్ మాజీ వికెట్ కీపర్ మొయిన్ ఖాన్**



భారత క్రికెటర్లతో ఫ్రెండ్లీగా ఉండవద్దని తమ క్రికెటర్లకు పాకిస్థాన్ దేశ మాజీ ప్లేయర్ చెబుతున్నాడు. ప్లేయర్ల పట్ల గౌరవం ఉంటే మంచిదే అని, అది ఫీల్డులో చూపించాల్సిన అవసరం లేదని పాక్ మాజీ వికెట్ కీపర్ మొయిన్ ఖాన్ అభిప్రాయ పడ్డాడు. భారత్ తో మ్యాచ్ లో ఎలా వ్యవహరించాలో మొయిన్ ఖాన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలిపాడు. మైదానంలో భారత ఆటగాళ్లతో అంత కలివిడిగా ఉండాల్సిన అవసరం లేదని, అలా ఉంటే అది బలహీనతగా ప్రొజెక్టు అవుతుందని పేర్కొన్నాడు. భారత జట్టుతో తాము ఎన్నో మ్యాచ్ లను ఆడామని, ద్వైపాక్షిక సిరీస్ లు కూడా ఆడిన మైదానంలో ఫ్రెండ్లీగా ఎప్పుడు లేమని మొయిన్ ఖాన్ గుర్తు చేశాడు. తమ జనరేషన్లో చాలా దిగ్గజాలు భారత జట్టులో ఉండేవారని, వారితో ఆడినప్పుడు కేవలం ప్రత్యర్థులుగానే ట్రీట్ చేసేవాళ్లమని తెలిపాడు. అయితే ఇప్పుడు జరుగుతున్న భారత్, పాక్ మ్యాచ్ ల్లో ఫ్రెండ్లీనెస్ ఓవర్ అయిందని విమర్శించాడు. భారత ఆటగాళ్లు క్రీజులోకి రాగానే, వాళ్ల బ్యాట్లను తడిమి చూడటం, స్నేహపూర్వకంగా ఉండటం సరికాదని వ్యాఖ్యానించాడు. ఇలాంటి చేష్టలను వీక్ నెస్ గా ప్రత్యర్థి టీమ్ లు భావించే అవకాశదముందని, అంతిమంగా జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపించే అవకాశముందని అభిప్రాయ పడ్డాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తమ దేశంలో ఆడకుండా దుబాయ్ లో ఆడుతున్న ఇండియన్ క్రికెట్ టీమ్ పై పాకిస్థాన్ లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 1996 తర్వాత పాక్ నిర్వహిస్తున్న ఐసీసీ టోర్నీ ఇదే కావడం విశేషం. అయితే ఈ టోర్నీలో టాప్ -8 టీమ్స్ పాల్గొంటుండగా, భారత్ తప్ప మిగతా అన్ని జట్లు పాక్ లో మ్యాచ్ లు ఆడుతున్నాయి. ఐసీసీ చొరవతో హైబ్రిడ్ మోడల్లో టోర్నీలో ఆడేందుకు భారత్ ఒప్పుకుంది. దీని ప్రకారం లీగ్ మ్యాచ్ లతోపాటు నాకౌట్ మ్యాచ్ లు (ఒకవేళ చేరితే) దుబాయ్ లోనే భారత్ ఆడనుంది. తమ దేశంలో భారత్-పాక్ మ్యాచ్ ను చూద్దామని ఆశించిన పాక్ అభిమానులకు తాజా పరిణామం మింగుడు పడటం లేదు. సోషల్ మీడియా వేదికగా పలు డిమాండ్లు లేవనెత్తుతున్నారు. టోర్నీ ముగిసేవరకు భారత్ తో దూరంగా ఉండాలని, ఆటగాళ్లతో సఖ్యతగా మెలగవద్దని సూచిస్తున్నారు. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అండ్ కో తో ముచ్చట్లు, హగ్గులు పెట్టుకోవద్దని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా మీడియాతో ఓ పాక్ ఫ్యాన్ మాట్లాడిన వీడియో వైరలైంది.

## విన్నింగ్ కెప్టెన్స్ లిస్ట్? లో హిట్?మ్యాన్ చేరతాడా?

ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగనుంది. పాకిస్థాన్, యూఏఈ ఆతిథ్యం ఇస్తున్నాయి. చివరిసారిగా 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. చాలా ఏళ్లకు జరుగుతున్న టోర్నీ గెలవడానికి 8 టీమ్‌లు పోటీ పడుతున్నాయి. ఇప్పటి వరకు 8 ఛాంపియన్స్ ట్రోఫీలు ముగిశాయి. అందులో భారత్ రెండు గెలిచింది. ఈ సారి రోహిత్ శర్మ నేతృత్వంలో కప్పు గెలిస్తే భారత్ ఖాతాలో మూడో టైటిల్ చేరుతుంది. 1998లో మొదటి ఛాంపియన్స్ ట్రోఫీని ఐసీసీ నాకౌట్‌గా పిలిచారు. ఇది బంగ్లాదేశ్‌లో జరిగింది. హాన్సీ క్రోంజే నేతృత్వంలోని దక్షిణాఫ్రికా టైటిల్ గెలిచింది. ఫైనల్లో వెస్టిండీస్‌ను ఓడించింది. 2000లో కెన్యాలో జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించి న్యూజిలాండ్ తొలి ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అప్పుడు కివీస్ టీమ్ కెప్టెన్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యవహరించాడు. 2002 ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ శ్రీలంకలో జరిగింది. స్పష్టమైన విజేత తేలకుండా ముగిసింది.

## తొలి రోజునే సంచలనం..



మహిళా టీ20 టోర్నీ డబ్ల్యూపీఎల్ శుక్రవారం ప్రారంభమైంది. అయితే తొలి రోజునే సంచలనం నమోదైంది. టోర్నీలో అత్యధిక ఛేదన నమోదు కావడం విశేషం. గుజరాత్ జెయింట్స్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ హై స్కోరింగ్ థ్రిల్లర్ గా ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ ఐదు వికెట్లకు 202 పరుగులు చేయగా, మర ఓవర్ మిగిలి ఉండగానే ఆర్సీబీ టార్గెట్ ను ఛేదించింది. ముఖ్యంగా రిచా ఘోష్ సంచలన ఇన్నింగ్స్ తో భారీ లక్ష్యాన్ని ఉఫ్ మని ఊదేసింది. రిచా తాజా ఇన్నింగ్స్ ను భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో పోలుస్తున్నారు. ధోనీ ఆటతీరును పోలినట్లుగా రిచా ఆడుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. వైట్ బాల్ క్రికెట్ లో గొప్ప ఫినిషర్ గా ధోనీ పేరు తెచ్చుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తను రిటైర్ అయ్యి ఆరేళ్లు గడిచినప్పటికీ, ఇప్పటికీ ధోనీకి క్రేజ్ విషయంలో ఎలాంటి ఢోకా లేదు. తాజాగా రిచా ఆటతీరును ప్రశంసిస్తూ సోషల్ మీడియాలతో తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తూ సందడి చేస్తున్నారు. మరికొందరు అభిమానులు ఒక అడుగు ముందుకు వేసి, ఇద్దరి ఆటగాళ్ల మధ్య పోలికలు ఏకరువు పెడుతున్నారు. ఇద్దరూ తూర్పు భారతానికి చెందినవాళ్లేనని, మిడిలార్డర్లో ఫినిషర్ పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటున్నారు. జార?ండ్ రాజధాని రాంచీ ధోనీ స్వస్థలం కాగా, ఆ రాష్ట్రం పక్కనే ఉండే పశ్చిమ బెంగాల్లోని సిలిగురి రిచా ఘోష్ హోమ్ టౌన్. ఇక శుక్రవారం మ్యాచ్ లో ఒక దశలో ఆర్సీబీ ఛేజ్ చేయలేదని అంతా భావించారు. ఓవర్ కు 12కు పైగా రన్ రేట్ సాధించాల్సిన దశలో రిచా బ్యాట్ ఝుళిపించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి ఆడిన తొలి మ్యాచ్ లోనే గెలుపొందింది. ఐపీఎల్లో ఆర్సీబీ అంటే తెలియని వారు ఉండరు. 2008 నుంచి ఆ జట్టు ఐపీఎల్లో ఆడుతోంది. ఆ సీజన్ నుంచే భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టీమ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఒకేజట్టుకు 17 సీజన్లపాటు ఆడిన అతికొద్దిమంది ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. అయితే ఐపీఎల్లో ఆర్సీబీకి టైటిల్ మాత్రం అందని ద్రాక్షల మారిపోయింది. మూడుసార్లు ఫైనల్ కు చేరినా, ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేక పోయింది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16
ఫిబ్రవరి 2025

# ఓటీటీలో అకట్టుకున్న అమలాపాల్



## టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు

అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కనిపించింది. 2022 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్‌కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు.

## ఫస్ట్ సినిమాలో నటించిన హీరోనే పెళ్లి చేసుకున్న హీరోయిన్



తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటించి ఫేమస్ అయ్యింది. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరంగా ఉండిపోయింది. ఒకప్పుడు ఆమె టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. అందం, అమాయకత్వం.. అంతకు మించిన అల్లరితనంతో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే తన ఫస్ట్ మూవీ హీరోను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ మరెవరో కాదు.. జెనీలియా. 1987 ఆగస్ట్ 5న ముంబైలో జన్మించిన ఈ అమ్మడు తుఝే మేరీ కసమ్ (నువ్వే కావాలి రీమేక్) సినిమాతో కథానాయికగా బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో బీటౌన్ స్టార్ రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించాడు. ఈ సినిమా సమయంలోనే ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. వీరిద్దరు పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో సిద్ధార్థ్ నటించిన బాయ్స్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా తర్వాత తెలుగు, తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుని తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సొంతం చేసుకుంది. సిద్ధార్థ్ హీరోగా నటించిన బొమ్మరిల్లు సినిమాతో జెనీలియా క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇందులో తన అద్భుతమైన నటనతో మెప్పించింది. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుంది.

## కొల్ల గొట్టినాదిరో.. వచ్చేది ఎప్పుడంటే...

హీరోగా రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉంది. 50 శాతం చిత్రీకరణ క్రిష్ చేయగా, ప్రస్తుతం మిగతా భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేస్తున్నారు. కొల్లగొట్టినాదిరో.. వచ్చేది ఎప్పుడంటే...




పవన్ కల్యాణ్ హీరోగా రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉంది. 50 శాతం చిత్రీకరణ క్రిష్ చేయగా, ప్రస్తుతం మిగతా భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేస్తున్నారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. నిధిఅగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్ విలన్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే మొదటి పాట విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో పాటను విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది "కొల్లగొట్టినాదిరో.."అంటూ సాగే లవ్ సాంగ్‌ను ఈ నెల 24న విడుదల చేయనున్నట్లు ప్రేమికుల రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్‌లో పవన్ - నిధీ రొమాంటిక్ లుక్‌లో చూడముచ్చటగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పవన్ యోధుడిగా కనిపించనున్నారు. పంచమి అనే యువరాణిగా నిధి కనువిందు చేయనుంది. ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మార్చి 28న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## వరుస హిట్స్ దూసుకుపోతున్న సాయిపల్లవి




సెన్సేషనల్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న బ్యూటీ సాయి పల్లవి. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. వరుసగా హిట్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ వరుసగాహిట్స్ అందుకుంటుంది. రీసెంట్ గా అమరన్, తండేల్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శివకార్తికేయన్, సాయి పల్లవిగా జంటగా నటించిన అమరన్ సినిమా తమిళ్ లో తెరకెక్కినా కూడా తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇక నాగ చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా సంచలన విజయం సాధించింది. ఈ సినిమా ఏకంగా 100కోట్లకు పైగా వసూల్ చేసి ఇప్పటికీ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకుపోతుంది. సాయి పల్లవికి ఇండస్ట్రీలో ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఎక్కడా స్కిన్ షో చేయకుండా అద్భుతంగా నటించి మెప్పిస్తుంది. సాయి పల్లవి నటి మాత్రమే కాదు అద్భుతమైన డాన్సర్ కూడా.. సినిమాల్లోకి రాక ముందు సాయి పల్లవి పలు టీవీ షోల్లో డాన్స్ చేసింది. తెలుగులో డాన్స్ షో ఢీలోనూ పాల్గొంది సాయి పల్లవి. ఇక సినిమాల్లో సాయి పల్లవి తన డాన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే సాయి పల్లవి ఓ సాంగ్స్ కు స్వయంగా కొరియోగ్రాఫ్ చేసుకున్న విషయం తెలుసా.? సాయి పల్లవి కొరియోగ్రఫీ చేసుకున్న సాంగ్స్ ఏవో తెలుసా.? సాయి పల్లవి ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఓ సీన్ లో హీరోకు అతని ఫ్రెండ్స్ కు సాయి పల్లవి డాన్స్ నేర్పించే సన్నివేశం ఉంటుంది. ఆ సాంగ్ కు సాయి పల్లవి స్వయంగా కొరియోగ్రాఫ్ చేసిందట. అంతే కాదు తెలుగులోనూ సాయి పల్లవి కొన్ని సాంగ్స్ లో స్టెప్స్ ను కొరియోగ్రాఫ్ చేసుకుందట. లవ్ స్టోరీమూవీలో సారంగ దరియా పాటలో సాయి పల్లవి కొన్ని స్టెప్స్ కంపోజ్ చేసుకుందట. అలాగే నానితో నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమాలో ప్రణవాలయ%-% పాటకి కూడా సాయిపల్లవినే కంపోజ్ చేసిందని టాక్.

## రూ.100 కోట్ల బడ్జెట్‌లోకి వెళ్లిన తండేల్



యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం తండేల్. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 07 ఈ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే దాదాపు రూ.41కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు నమోదు చేసిందీ మూవీ. అయితే తాజాగా 8 రోజుల్లోనే ఈ మూవీ రూ. 95.20 కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ లోనే రూ. 100 కోట్లు కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. దీంతో చైతూ రూ. 100కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమాను గీత ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. ఇక ఈ మూవీలో డీ గ్లామర్ లుక్ లో చైతూ, సాయి పల్లవి కనిపించారు. చాలా సన్నివేశాల్ని ఎండలో, వానలో, సముద్రంలో 30 రోజులపాటు రాత్రింబవళ్లు కష్టపడి ఈ చిత్రం షూటింగ్ చేశారట. అందుకే సినిమాలో సముద్రం సన్నివేశాలు చాలా అద్భుతంగా వచ్చాయని ఇండస్ట్రీ వర్గాలతోపాటు సినిమా చూసిన ప్రేక్షకులు చెప్తున్నారు. నాగచైతన్య కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు సమాచారం. దాదాపు రూ.90 కోట్లతో ఈ సినిమా రూపొందించినట్లు టాక్.



## పెద్దలమాట చద్దిమూట అంటున్న కంగనా రనౌత్

'పెద్దల మాట చద్ది మూట' అనే విషయం ఇప్పుడు తనకు అర్థం అయిందని బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. అంతే కాదు తాజాగా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. హిమాచల్‌లోని మనాలిలో కేఫ్‌ను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510.at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.saisuryaa. com.mail :saisuryaadaily@gmail.com